# ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

- భూక్యా రమేష్ డిమాండ్
- అధికారులను నిలదీసిన సీపీఎం నేతలు
- 35 వార్డులో ప్రజా ప్రతినిధులపై, అధికారులపై తిరగబడ్డ ప్రజలు.
- పోలీసులతో నడిచిన ఇందిరమ్మ సభ

5



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 23 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# మిర్చి రైతులు ఆందోళన చెందవద్దు..

- సీనియర్ శాస్త్రవేత్తల సూచనలు
- మేలైన యాజమాన్య పద్ధతులతోనే మిర్చి తెగుళ్ళకు స్వస్తి
- ఎర్రనల్లి పురుగు, కాయ కుళ్ళు తెగులు, నల్ల తామర తో మిర్చి పైరుకు ఇబ్బందులు
- సస్యరక్షణ చర్యలు చేపట్టాలి
- ఖమ్మం జిల్లాలో పర్యటించిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన పరిశోధన శాస్త్రవేత్తలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రస్తుతం ఖమ్మం జిల్లాలోని చింతకానితో పాటు పలు ప్రాంతాలలో మిర్చిపైరుకు నల్ల తామర, కొమ్మ కుళ్లుడు, ఎర్రనల్లి ఆనవాళ్లు కనిపిస్తున్నాయని.. దీనిపై మిర్చి రైతులు ఆందోళన చెందవద్దని మిగతా 2లో..





# అర్హులందరికి పథకాల లబ్ది...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జాబితాలో పేర్లు లేవని ఆందోళన వద్దు..
- అది ప్రాథమిక జాబితా మాత్రమే.. అర్హుల జాబితా కాదు.. కలెక్టర్
- నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్‌లో వార్డు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

4





# పోలీస్ కమిషనర్‌ను కలిసిన టీఎన్జీఓస్ నూతన కమిటీ...

- జిల్లా కమిటీని అభినందించిన సీపీ సునీల్ దత్

5

# భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి

- ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.
- ప్రజా సమస్యలపై ఫిబ్రవరిలో హైదరాబాదులో మహా ధర్నా.
- సిపిఎం నేతలు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరావు

4



## ఇందిరమ్మ కమిటీ సభ్యుడిపై చేయి చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

గాంధీనగర్ (కోమట్ల గూడెం) గ్రామసభలో వేదిక పైన ఉన్న కాప చంద్రశేఖర రావు ఇతను ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఇతను ఎందుకు వేదికపైన ఉన్నావని ఈసాల వెంకన్నs/o బుచ్చయ్య అనే వ్యక్తి సభాముఖంగా పైకి పైకి వెల్లి గల్లా పట్టి చేయి చేసుకోవడం వలన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని కారేపల్లి ఎస్ఐ ఎన్ రాజారాం తెలిపారు. అయితే గ్రామసభలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు కారకులైనచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## పోలీసులను పెట్టి గ్రామసభలా..?

- **సిపిఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి**



**రఘునాథపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో భాగంగా రఘునాథపాలెం మండలాల్లో గ్రామాల్లో పెట్టిన గ్రామసభ లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కార్యక్రమంలో పోలీసులను పెట్టి నిర్వహించటం సరైన పద్ధతి కాదని సిపిఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హత కలిగిన పేదలను దరఖాస్తు చేసుకోనీయకుండా సమస్యల పైన అధికారులని అడగనీయకుండా వివరాలు తెలుసుకునేకుండా పోలీసులను ఉపయోగించడం ఎట్లాంటి వైఖరు జిల్లా మంత్రి చెప్పాలన్నారు. పోలీసులను పెట్టి గ్రామసభలు నిర్వహించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారన్నారు. గ్రామసభలు పోలీసులు లేకుండా నిర్వహించే పరిస్థితి లేదంటేనే ప్రజల్లో వ్యతిరేకతను అర్థం చేసుకోవచ్చని వారు తెలియజేశారు. మండలంలో జరిగిన అన్ని గ్రామపంచాయతీలో గ్రామసభల్లో ప్రజలు తమ నిరసనలను తెలియజేశారని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం లబ్ధిదారుల ఎపిక ప్రక్రియ పక్కదారి పట్టకుండా సరైన పద్ధతిలో చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మిర్చి రైతులు ఆందోళన చెందవద్దు..

(మొదటిపేజీ తరువాయి..)

సీనియర్ శాస్త్రవేత్తల సూచనలు చేశారు. మేలైన యాజమాన్య పద్ధతులతోనే మిర్చి తెగుళ్ళకు స్వస్తి పలకాలని వారు సూచించారు. ఎర్రనల్లి పురుగు, కాయ కుళ్ళు తెగులు, నల్ల తామరతో మిర్చి పైరుకు ఇబ్బందులు ఉన్నా రైతులు జాగ్రత్తగా మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని వారు తెలిపారు. సస్యరక్షణ చర్యలు చేపట్టాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన పరిశోధన స్థానం కొండమల్లేపల్లి సీనియర్ సైంటిస్ట్ (ఎంటమాలజీ) డాక్టర్ రాజా గౌడ్, జే.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త కత్తుల నాగరాజు, మధిర ఉద్యాన అధికారి విష్ణు, పాలేరు ఉద్యాన అధికారి అపర్ణ తెలిపారు. ఖమ్మం జిల్లాలో చింతకాని మండలంలో వందనం, కొదుమూరు గ్రామాలు, ఖమ్మం రూరల్ మండలంలో ముత్తుగూడెం, తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు గ్రామాల్లో మిరప తోటలను సందర్శించారు. ఈ క్షేత్ర పర్యటనలో మిరప తోటల్లో నల్ల తామర మరియు ఎర్ర నల్లి పురుగు, కాయ కుళ్ళు తెగులు ఆశించినట్లు తెలిపారు. నల్ల తామర పురుగులు మిరపలో అక్టోబర్ మాసం నుంచి ఆశించి, జనవరి ఫిబ్రవరి మాసంలో ఎక్కువగా వృద్ధి చెంది పూలను లేత చిగుర్లను నాశనం చేస్తూ, ఆకులపై రసం పీల్చడం వల్ల పైముడత లక్షణాలు కనిపిస్తాయని, కాయ దిగుబడులు తగ్గేలా చేస్తాయని తెలిపారు. ఈ పురుగు గత మూడు-నాలుగు సంవత్సరాలుగా మిరప పంటలను నష్టపరుస్తోందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ పురుగు ఉధృతి అంతటా



ఉన్నప్పటికీ, కొన్ని తోటలలో మాత్రమే అధికంగా ఉందని, ఈ పురుగు పోయిన ఏడాది డిసెంబర్ మాసంలో పూత, కాయ దశలో విపరితంగా ఆశించి, తీవ్రనష్టం కలిగించినప్పటికి, ఈ సంవత్సరం మాత్రం మొదటి కోత అనంతరం ఆశించడం వలన పంట నష్టం తక్కువగానే ఉన్నదని, దీని నివారణకు రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. దీని నివారణకు రసాయనిక పురుగు మందులైన ఎసిఫేట్ 1.5 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా ఫిప్రోనిల్ 1 మీ.లీ. ఒక లీటర్ నీటికి లేదా తయోమితాక్సాం 1.5 గ్రామ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. నల్ల తామర పురుగు నివారణకి రసాయనక మందులతో పాటు వేప సంబంధిత కీటక నాశనలైన వేప నూనె మరియు వేప కషాయ ద్రావణం పిచికారి చేయడం వల్ల వేప యొక్క సహజ కీటకనాశిని గుణాల వల్ల ఈ పురుగుల గుడ్ల దశలను మరియు పిల్ల పురుగుల దశను సమర్ధవంతంగా నివారించవచ్చని, పురుగుమందుల అవశేషాలను తగ్గించవచ్చని, పంట పెట్టుబడి ఖర్చును తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. అదేవిదంగా నీలిరంగు జిగురు అట్టలను ఒక ఎకరంలో 40 నుండి 50 చోట్ల పెట్టినచో వాటికి ఆకర్షించబడి నల్లి పురుగులు చనిపోతాయి. ఎర్రనల్లి నివారణకు నీటిలో కరిగే గంధక మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా ప్రొఫార్గేట్ 1 ఎం.ఎల్ ఒక లీటర్ నీటికి లేదా డయాఫెంతియురాన్ 240 ఎం.ఎల్ ఒక ఎకరానికి, ఇసోసైక్లోసిరం 80 ఎం.ఎల్ ఒక ఎకరానికి కలిపి పిచికారి చేసినచో ఎర్రనల్లిని సమర్ధవంతంగా అరికట్టవచ్చు. ఈ క్షేత్ర పర్యటనలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ఖమ్మం ఉద్యాన అధికారులు, అయేషా ఫాతిమా, వ్యవసాయ విస్తరణ అధికారిణి, రైతులు కురవపల్లి శ్రీను, ఆవుల పిచ్చయ్య, మలోత్ నరేష్, లకవాత్ శ్రీను, నర్సిరెడ్డి, పసుపులేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

- **ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక పారదర్శకంగా జరగాలి**
- **భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పథకాల కోసం జరుగుతున్న గ్రామసభలలో స్థానికుల సలహాలు సూచనలు తప్పక తీసుకోని ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. రెండో రోజు దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి నారాయణరావుపేట గ్రామపంచాయతీలో జరిగిన గ్రామ సభలు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలలో అధికారులు సేకరిస్తున్న వివరాలను పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేస్తూ నిజమైన




అర్హులకు నష్టం లేకుండా అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. అర్హులైన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ పథకం అందుతుందని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, ఆర్డీవో దామోదర్ రావు దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ సీఐ అశోక్ మండల పంచాయతీ అధికారి రామకృష్ణారావు వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ ఏపిఎం హేమంత్ ని ఏపీఓ సుకన్య గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# హైబ్రిడ్ మిర్చిలో బాహుబలి ఎలైట్ సీడ్స్ దళపతి

- రైతు నేస్తం సీడ్స్ దళపతి హైబ్రిడ్ మిర్చి క్షేత్ర ప్రదర్శన సక్సెస్
- వందలాదిగా తరలివచ్చిన అన్నదాతలు
- అధిక దిగుబడులు సాధించిన రైతు దంపతులకు ఘనంగా సత్కారం
- కర్షకులతో కలిసి కెరటం న్యూస్ క్యాలెండర్‌ను ప్రారంభించిన కంపెనీ ప్రతినిధులు






**నందిగామ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

హైబ్రిడ్జ్ మిర్చి విత్తనాల దిగుబడిలో... అత్యుత్తమ నాణ్యమైన దిగబడును సాధిస్తూ ఎలైట్ కంపెనీ వారి దళపతి అనే రకం హైబ్రిడ్ మిర్చి విత్తనాలు తిరుగులేని ప్రభంజనం సృష్టిస్తూ మిర్చి సాగు లో బాహుబలి గా పేరు పొందిందని ఎలైట్ కంపెనీ డివిజనల్ మేనేజర్ రమేష్ కుమార్.... ఏరియా మేనేజర్ శ్రీనివాసరావు... ఎన్టీఆర్ జిల్లా నందిగామ కు చెందిన రైతు నేస్తం సీడ్స్ అధినేత పూర్ణ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లో ఎలైట్ కంపెనీ వారి హైబ్రిడ్ మిర్చి వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు, ఖమ్మం జిల్లాలోని రైతులు పలువురు వందల మంది వ్యవసాయ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎలైట్ కంపెనీ అనేక ఏళ్లుగా రైతు సేవలో నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తుందన్నారు. రైతు నేస్తం సీడ్స్ అధినేత పూర్ణ ఈ సంస్థ విత్తనాలను ఆర్థరైజ్ డిస్ట్రిబ్యూటర్ గా పంపిణీ చేస్తారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎలైట్ కంపెనీ దళపతి అనే హైబ్రిడ్ మిర్చి రకం విత్తనాలు సాగు చేసి మంచి దిగుబడులు సాధించిన... రైతు రాము, ధనలక్ష్మి దంపతులకు కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్, పలువురు



సీనియర్ రైతుల సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం రైతులతో కలిసి కెరటం న్యూస్ దినపత్రిక కేలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన రైతులకు మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ రమేష్ కుమార్, ఏరియా మేనేజర్ ఎం శ్రీనివాసరావు, సేల్స్ ఆఫీసర్లు రాయప్ప, లింగేశ్వరరావు, జూనియర్ సేల్స్ ఆఫీసర్ సతీష్, శివప్రసాద్, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

**వందలాదిగా తరలివచ్చిన అన్నదాతలు**

బుధవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ సమీపంలోని పెనుగంచిప్రోలు వద్ద ఎలైట్ సీడ్స్ వారి హైబ్రిడ్ మిర్చి విత్తనం దళపతి అనే రకం సాగుచేసి అధికంగా దిగుబడులు సాధిస్తున్న రైతు రాము ధనలక్ష్మి దంపతుల పొలాన్ని వందలాది మంది రైతులు సందర్శించారు చెట్టు కాండం మొదలుకొని చివరి వరకు దట్టంగా కాయలు కాసిన విధానాన్ని వాళ్ళు పరిశీలించారు ఎకరాకు కనీసం 35 క్వింటలు తగ్గకుండా దిగుబడి వస్తుందన రైతులకు ప్రేమ వ్యక్తం చేశారు ఈ విత్తనాలు కావలసినవారు నందిగామలోని రైతు నేస్తం సీడ్స్ అధినేత పూర్ణ ను సంప్రదించాలని లైట్ కంపెనీ డివిజనల్ మేనేజర్ రమేష్ కుమార్ ఏరియా సేల్స్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.

**కెరటం న్యూస్ క్యాలెండర్‌ను ప్రారంభించిన రైతు దంపతులు**

ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో బుధవారం నిర్వహించిన వ్యవసాయ క్షేత్ర ప్రదర్శనలో ప్రజల పత్రికగా, అన్నదాతలకు నేస్తంగా పేరు సంపాదించుకున్న కెరటం న్యూస్ ఛానల్, పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను రైతు దంపతులతో కలిసి ఎలైట్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు, నందిగామలోని రైతు నేస్తం సీడ్స్ అధినేత పూర్ణ కలిసి క్యాలెండరు ను లాంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులకు ఏ విత్తనాలు సాగు చేస్తే మేలు జరుగుతుంది.. అలాంటి విషయాల్లో రైతులకు ముఖ్యమైన సమాచారం అందించడంలో కెరటం న్యూస్ ఛానల్ సమర్థవంతంగా పనిచేస్తుందని, రాబోవు కాలంలో ఛానల్, పత్రిక మరింతగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. రైతులకు నాణ్యమైన దిగుబడులకు దళపతిని రకం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో మంచి ఫలితాలు సాధిస్తుందని తెలిపారు. రైతులకు ప్రయోజనకరమైన విత్తనాలు దొరికితేనే రైతుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రైతు సంక్షేమమే మా ముఖ్యమని వారు ఆకాంక్షించారు.





## ఇందిరా డెయిరీ పైఅవగాహన కార్యక్రమం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మండల మహిళా సమాఖ్య ఆఫీస్ మధిరలో ఇందిరా మహిళ డైయిరీ (ఐ ఎమ్ డి) కార్యక్రమాల గురించి తెలుసుకోనటానికి వరంగల్ మరియు హన్మకొండ జిల్లాల నుండి అడిషనల్ డి ఆర్ డి ఓ కార్ సుదీర్ హన్మకొండ మరియు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు దాస్, అనిల్ కుమార్, శ్రీకాంత్, సరిత వరంగల్ జిల్లా నుండి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజరలు గీతారాణి, సురేష్ , మొ గు వారు రావడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ట్ అధిషనల్ డి ఆర్ డి ఓ , ఇందిరా డైరీ ఏ పి ఎమ్ . జె లక్ష్మణరావు మధిర మండల ఏపిఎం ఎం .శ్రీనివాసరావు ఇందిరా మహిళా డైయిరి అధ్యక్షురాలు కే అన్నపూర్ణ , లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డి ఆర్ డి ఓ తదితర అధికారుల సపోర్ట్ సహాయ సహకారాలతో మధిర నియోజకవర్గంలోని దశల వారీగా స్వయం సహాయక సంఘాల్లోని ఐ ఎమ్ డి కి సభ్యత్వం వాటాధనం చెల్లించిన సభ్యులందరికి వారి కుటుంబాల జీవనోపాదులు కల్పించి పెంచడానికి మరియు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మధిర ఎమ్ ఎమ్ ఎస్ అధ్యక్షురాలు కృష్ణ వేణి, డి సి ఓ ఆఫీస్ పర్షన్ ఇంచార్జి అసిస్టెంట్ రిజిస్ట్రార్ కొండల్ రావు మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల ఏపిఎంలు, సీసీలు, డైరీ సి సి లు, ఐ ఎమ్ డి కమిటీ సభ్యులు తదితరులు హాజరు కావడం జరిగింది.

# అర్హులందరికి పథకాల లబ్ది...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జాబితాలో పేర్లు లేవని ఆందోళన వద్దు..
- అది ప్రాథమిక జాబితా మాత్రమే.. అర్హుల జాబితా కాదు.. కలెక్టర్
- నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో వార్డు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల లబ్ది అర్హులందరికి అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు తమ సందేహాలను కలెక్టర్‌ను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, క్రొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల అప్డేట్ లపై కలెక్టర్ స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 2023లో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలనలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సేకరణ వివరాలు, ఇప్పుడు వచ్చిన అప్లికేషన్ లను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని ఇది ప్రామాణిక జాబితా మాత్రమే అని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తులు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న, డివిజన్ ప్రత్యేక అధికారి, మునిసిపల్ ఏఇ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నాయకులతో ఎంపీ వద్దిరాజు, కేటీఆర్, సండ్ర సమావేశం




హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య లతో కలిసి సత్తుపల్లి నాయకులతో సమావేశమయ్యారు. సత్తుపల్లి మునిసిపల్ పాలక మండలి పదవీ కాలం ఈనెల 26వతేదీన ముగియనుండడంతో మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య ఆధ్వర్యాన ఛైర్మన్ మహేష్, కౌన్సిలర్స్, పార్టీ నాయకులు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బుధవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, పొన్నాల లక్ష్మయ్య,వీ.శ్రీనివాస్ గౌడ్, ఐపీఎస్ మాజీ అధికారి, పార్టీ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. సమావేశానికి ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఉమా మహేశ్వర రావు తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి

- ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.
- ప్రజా సమస్యలపై ఫిబ్రవరిలో హైదరాబాదులో మహా ధర్నా.
- సిపిఎం నేతలు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరావు



వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలు ప్రకటించి 13 నెలలు అవుతున్నా నేడు గ్రామ సభలు పెట్టి అర్హులకు సంక్షేమ పథకాలు అందకుండా అనేక కొర్రీలు పెడుతుందని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల పక్షాన ఆలోచించింది భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుచేసి ఇల్లు లేని పేదలందరికీ రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వైరా బోడెపూడి భవనంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం సుంకర సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పోతినేని సుదర్శన్ రావు తోపాటు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీల అమలు కొరకు ఫిబ్రవరి మొదటి వారంలో హైదరాబాదులో రాష్ట్ర స్థాయిలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రైతు భరోసా అందని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలని కోరారు. పోడు భూములు సాగు చేస్తున్న గిరిజన, గిరిజనేతర రైతులకు రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగు సిపిఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభ సందర్భంగా 25వ తేదీన జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, వైరా నియోజకవర్గంలో అత్యధిక పంచాయతీలో సిపిఎం గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు తాళ్ళాపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, దొంతబోయిన నాగేశ్వరావు, బాణాల శ్రీనివాసరావు, మచ్చా మణి, కే.నరేంద్ర చెరుకుమల్లి కుటుంబరావు, తోట నాగేశ్వరావు, భానోత్ బాలాజీ, వజ్జా రామారావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, తాతా పద్మ, కొండబోయిన ఉమావతి, బోయినపల్లి శ్రీనివాసరావు, ఏర్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

- భూక్యా రమేష్ డిమాండ్
- అధికారులను నిలదీసిన సీపీఎం నేతలు
- 35 వార్డులో ప్రజా ప్రతినిధులపై, అధికారులపై తిరగబడ్డ ప్రజలు.
- పోలీసులతో నడిచిన ఇందిరమ్మ సభ

కొత్తగూడెం బ్యూరో  కెరటం న్యూస్

స్థానిక 35 వ వార్డులో ప్రారంభమైన ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు కేటాయింపుల అవకతవకలు జరిగాయని ఉన్నవారికి ఇల్లు వచ్చాయని లేనివారికి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. కొత్తగూడెం



పట్టణంలో 35 వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జాబుతారీతనంగా రసీదులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభలో అర్హులైన పేదలకు నిరాశ మిగిలిందని అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణ చేపట్టాలని భూక్యా రమేష్ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని ,అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని ,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని, పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని, అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్యా రమేష్ విమర్శించారు.

**స్పెషల్ ఆఫీసర్ రవీందర్ గారి వివరణ**

నిజమైన లబ్ధిదారుల పట్ల ఇందిరా మా ఇల్లు రాకపోతే వెంటనే విచారణ చేపడతామని రాణి వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సిపిఎం నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎన్ ఎస్ రాజు ,హరి, గిరి ప్రసాద్, బన్సీలాల్, సునీల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు...

- ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- పీసీసీ సభ్యులు, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందని పీసీసీ సభ్యులు, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుండి గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్ లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా...? అని ప్రశ్నించారు.



రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగింది. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మొహమ్మద్ జావేద్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 5-10 లక్షలకు పెంచుకున్నాం.. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశాం.. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయి.. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయి.. గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి. కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలి.. వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ తెలిపారు.

# పోలీస్ కమిషనర్‌ను కలిసిన టీఎన్జీఓస్ నూతన కమిటీ...

- జిల్లా కమిటీని అభినందించిన సీపీ సునీల్ దత్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా బుధవారం నూతన కార్యవర్గం ఖమ్మం జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ ని కమిషనరేట్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులకి ఎటువంటి సమస్యలు వచ్చినా తనని వచ్చి కలవాలని సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం టీఎన్జీవోస్ యూనియన్ కి ఉంటుందని సునీల్ దత్ అన్నారు. నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ ( బుల్లెట్),అసోసియేట్ ప్రెసిడెంట్ కొమరగిరి






దుర్గాప్రసాద్,ట్రెజరర్ వల్లపు వెంకన్న , గంగవరపు బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, కరణ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ విమెన్ లలిత కుమారి, జాయింట్ సెక్రటరీ లు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్ , ఖమ్మం నగర శాఖ కమిటీ నుండి శంకర్, నాగలక్ష్మి ,రాజ్ కుమార్,ముఖిత్ ,మన్మధరావు రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షులు వీరన్న తదితరులు ఉన్నారు.

## ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను సత్కారం..



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నూతనం గా భాధ్యతలు చేపట్టిన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా యరగర్ల హనుమంత రావు వైస్ చైర్మన్ గా తల్లాడ రమేష్ గార్లను ఈ రోజు మార్కెట్ చైర్మన్ ఛాంబర్ లో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లమల వెంకటేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (సిపిఐ)జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మీరా యంగల ఆనంద్ రావు కొమ్మినేని వెంకటేశ్వరరావు తదితర రైతు సంఘాల నాయకులు ఘనం గా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా రైతు నాయకులు పాలక వర్గం పూర్తిగా రైతుల పక్షాన నిలబడాలని అలాగే మార్కెట్ లో రైతులకు మోసానికి గురి కాకుండ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు.

## పాపాయిగూడెంలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ తాత మధు





తిరుమలాయపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి

తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు పాపాయిగూడెంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిపిఎం నాయకుడు రేపాకుల వెంకన్న కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధు, బుధవారం పరామర్శించారు. వెంకన్న చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మరణించిన సొంటి వెంకమ్మ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమం లో పిండిపోలు మాజీ ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు. తిరుమలాయపాలెం సొసైటీ ఉపాధ్యక్షులు చామకూరి రాజు.పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పరికపల్లి చంద్రశేఖర్. రేపాకుల రవి. తదితరులు పాల్గొన్నారు.